रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

[PRICE : Rs: 5.00 *Paise*
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | सोमवार | ५ जुलै, १९९३/१७ आषाढ़, १९१५ शक | खण्ड ८ |
| No. 2 | New Delhi | Monday | 5th July, 1993/17th Ashada, 1915 Saka | Vol. 8 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 5 జూలై, 1993/17 అషాఢ, 1915 శక | సంపుటము 8 |

MINISTRY OF LAW AND JUSTICE

LEGISLATIVE DEPARTMENT

New Delhi, 28th June, 1993/9th Ashada, 1915 Saka

The translations in Telugu of the following, namely :-

(1) The Payment of Wages Act, 1936 (Act 4 of 1936); (2) The Equal Remuneration Act, 1976 (Act 25 of 1976); (3) The Employees Liability Act, 1938 (Act 24 of 1938) and (4) The Minimum Wages Act, 1948 (Act 11 of 1948) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts therof in Telugu under clause (a) of section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 28 జూన్, 1993/9 ఆషాఢ, 1915 శక

ఈ క్రింది చట్టములు, అనగా :--

(1) ది పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్టు, 1936 (1936 లోని 4వ చట్టము); (2) ది ఈక్వల్ రెమ్యూనరేషన్ యాక్టు, 1976 (1976 లోని 25వ చట్టము); (3) ది ఎంప్లాయర్స్ లైబిలిటీ యాక్టు, 1938 (1938 లోని 24వ చట్టము) మరియు (4) ది మినిమమ్ వేజెస్ యాక్టు, 1948 (1948 లోని 11వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# వేతనాల చెల్లింపు చట్టము, 1936

(1936 లోని 4వ చట్టము)

(23 ఏప్రిల్, 1936)

కొన్ని వర్గములకు చెంది నియుక్తులైన వ్యక్తులకు వేతనాల చెల్లింపుటను క్రమబద్ధం చేయుటకైన చట్టము.

పరిశ్రమలో నియుక్తులైన కొన్ని వర్గములకు చెందిన వ్యక్తులకు వేతనాలు చెల్లించుటను క్రమబద్ధం చేయుట ఉపయుక్తమైనందున;

ఇందు మూలంగా ఈ క్రింది విధంగా శాసనం చేయడమైనది:-

1. (1) ఈ చట్టాన్ని వేతనాల చెల్లింపు చట్టము, 1936 అని పేర్కొన వచ్చును. సంక్షిప్తనామము, విస్తరణ, ప్రారంభము, మరియు వర్తింపు.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా నియతం చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

(4) ఇది, మొట్టమొదట, ఏదేని ఫ్యాక్టరీలో నియుక్తులైన వ్యక్తులకు, ఏదేని రైల్వే పాలకవర్గంచే లేక నేరుగాగాని లేక సబ్-కాంట్రాక్టరు ద్వారా గాని రైల్వే పాలకవర్గంతో కంట్రాక్టు నెరవేర్చుచున్న వ్యక్తిచే (ఫ్యాక్టరీలో కాకుండ అన్యథా) ఏదేని రైల్వేపై నియుక్తులైన వ్యక్తులకు మరియు 2వ పరిచ్ఛేదపు ఖండం (ii) లో (ఎ) నుండి (జీ) వరకు గల ఉప ఖండాలలో నిర్దిష్టపరచిన పారిశ్రామిక లేక ఇతర వ్యవస్థలో నియుక్తులైన వ్యక్తులకు వేతనాలు చెల్లించుటకు వర్తించును.

(5) 2వ పరిచ్ఛేదపు ఖండం (ii) లోని ఉపఖండం (హెచ్) క్రింద కేంద్ర ప్రభుత్వం గాని ఒక రాజ్య ప్రభుత్వం గాని నిర్దిష్టపరచిన ఏదేని వ్యవస్థలో లేక ఏదేని కోవకుచెందిన వ్యవస్థలలో, నియుక్తులైన ఏదేని వర్గమునకు చెందిన వ్యక్తులకు వేతనాలు చెల్లింపుటకు ఈ చట్టపు నిబంధనలను లేక వాటిలో వేటినైనను విస్తరింపజేయవలెను. తమ ఉద్దేశమును గురించి మూడుమాసాల నోటీసు నిచ్చిన పిమ్మట రాజ్య ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా అట్లు విస్తరింపజేయ వచ్చును:

అయితే, కేంద్ర ప్రభుత్వమునకు చెందిన ఏదేని వ్యవస్థకు సంబంధించి, అట్టి అధిసూచన ఏదియు ఆ ప్రభుత్వ సమ్మతితో తప్ప జారీచేయరాదు.

(6) ఈ చట్టములో నున్నదేదియు, ఏదేని వేతన కాలావధి అంతటికి సగటున మాసానికి ఒక వేయి ఆరువందల రూపాయలు లేక అంతకెక్కువ వేతనాలు చెల్లింపదగియుండునో అట్టి వేతన కాలావధికి సంబంధించి చెల్లింపవలసిన వేతనాలకు వర్తించదు.

2. ఈ చట్టములో విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(i) "నియుక్త వ్యక్తి" అను పదబంధ పరిధిలో మరణించిన నియుక్త వ్యక్తి యొక్క శాసనిక ప్రతినిధి చేరియుండును;

(i-ఎ) "నియామకుడు" అను పదపరిధిలో మరణించిన నియామకుని శాసనిక ప్రతినిధి చేరియుండును;

1948 లోని 63. (i-బి) "ఫ్యాక్టరీ" అనగా ఫ్యాక్టరీల చట్టము, 1948 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండం (ఎమ్)లో నిర్వచించినట్లుగా ఫ్యాక్టరీ అని అర్థము; ఈ పదపరిధిలో ఆ చట్టములోని 85వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) క్రింద ఆ చట్టపు నిబంధనలు వర్తింపజేయబడిన ఏదేని స్థలము చేరియుండును;

(ii) "పారిశ్రామిక లేక ఇతర స్థాపన" అనగా ఏదేని-

(ఎ) కిరాయికి గాని పారితోషికమునకు గాని రోడ్డు ద్వారా ప్రయాణీకులను లేక సరుకులను లేక ఆ రెండింటిని చేరవేయు పనిలోనున్న ట్రామ్‌వే సర్వీసు లేక మోటార్ రవాణా సర్వీసు;

(ఎఎ) సంఘ సైనిక, నౌకా లేక వైమానిక బలమునకుగాని భారత ప్రభుత్వపు సివిలు విమానయాన శాఖకుగాని చెందిన లేక వాటిచే ప్రత్యేకంగా నియోగించబడిన సర్వీసు కానటువంటి విమాన రవాణా సర్వీసు;

(బి) డాకు, రేవు (వార్ఫు) జెట్టీ;

(సి) యంత్రచాలిత అంతర్దేశీయ జలయానము;

(డి) గని, క్వారీ లేక నూనె గని;

(ఇ) తోట (ప్లాంటేషను);

(ఎఫ్) ఉపయోగించు, రవాణాచేయు లేక విక్రయించు దృష్టితో వస్తువులను ఉత్పత్తిచేయు, అనుకూలపరచు లేక వినిర్మాణం చేయునట్టి కర్మాగారం లేక ఇతర స్థాపన;

(జి) భవనాలు, రోడ్లు, వంతెనలు లేక కాలువల నిర్మాణం, వాటి అభివృద్ధి, లేక నిర్వహణకు సంబంధించిన లేక నౌకాయానం, నీటిపారుదలకు సంబంధించిన పనులు, భవనాలు, రోడ్లు, వంతెనల అభివృద్ధి లేక వాటి నిర్వహణ లేక విద్యుచ్ఛక్తి లేక ఏదేని ఇతర రూపంలో శక్తియొక్క ఉత్పాదన, ప్రసారం మరియు పంపిణీకి సంబంధించిన ఏదేని పనిని సాగించునట్టి స్థాపన;

(హెచ్) ఏ స్థాపన యొక్క లేక ఏదేని కోవకు చెందిన స్థాపనల యొక్క స్వభావమును అందులో నియుక్తులైన వ్యక్తుల సంరక్షణ ఆవశ్యకతను మరియు ఇతర సంబంధిత పరిస్థితులను దృష్టియందుంచుకొని కేంద్ర ప్రభుత్వం లేక ఒక రాజ్య ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునో అట్టి ఏదేని ఇతర స్థాపన లేక ఏదేని కోవకు చెందిన స్థాపనలు.

1952 లోని 35. (ii-ఎ) "గని" అను పదము గనుల చట్టము, 1952 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) లోని ఖండం (i)లో దానికి ఈయబడిన అర్థమునే కలిగియుండును;

(iii) "తోట (ప్లాంటేషను)" అను పదము తోటల శ్రామిక చట్టము,
1951 లోని 69. 1951 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండం (ఎఫ్)లో దానికి ఈయబడిన అర్థమునే కలిగియుండును;

(iv) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమాల ద్వారా విహితపరచిన అని అర్థము;

(v) "రైల్వే పాలకవర్గము" అను పదము భారత రైల్వేల చట్టము, 1890 యొక్క 3వ పరిచ్ఛేదపు ఖండం (6)లో దానికి ఈయబడిన అర్థమునే కలిగియుండును; 1890 లోని 9.

(vi) "వేతనము" అనగా అభివ్యక్తమైనదైనను, గర్భితమైనదైనను ఉద్యోగ నిబంధనలను నెరవేర్చినచో, అట్టి ఉద్యోగంలో నియుక్తుడైన ఎవరేని వ్యక్తి, అతని ఉద్యోగం విషయంలో లేక అట్టి ఉద్యోగంలో చేసిన పని విషయంలో చెల్లించవలసినట్టి డబ్బు రూపంలో తెలిపిన లేక అట్లు తెలుపుటకు వీలున్న (జీతము బత్తెంగానైనను ఇతర విధంగానైనను) ప్రతిమూల్యమంతయు అని అర్థము; ఈ పదపరిధియందు–

(ఎ) పక్షకారుల మధ్య జరిగిన ఏదేని అధినిర్ణయం క్రిందగాని పరిష్కారం (సెటిల్‌మెంటు) క్రింద గాని న్యాయస్థానపు ఉత్తరువు క్రింద గాని చెల్లించవలసిన ఏదేని ప్రతిమూల్యము;

(బి) నియుక్త వ్యక్తి, అదనపు కాలపు పనికి లేక సెలవు దినాలకు లేక సెలవుపెట్టిన ఏదేని కాలావధికి సంబంధించి హక్కు కలిగియున్నట్టి ఏదేని ప్రతిమూల్యము;

(సి) ఉద్యోగపు నిబంధనల క్రింద చెల్లించవలసిన (బోనస్ అని పేర్కొనినదైనను ఏదేని ఇతర విధంగా పేర్కొనినదైనను) ఏదేని అదనపు ప్రతి మూల్యము;

(డి) నియుక్త వ్యక్తి ఉద్యోగం సమాప్తమైన కారణంగా, ఏదేని పట్టుకొనిగాని ఏవియు పట్టుకొనకుండగాని చెల్లించవలెనని, నిబంధన చేయునట్టి, ఎంత కాలావధి లోపల చెల్లించవలెనో నిబంధన ఏదియు లేనట్టి ఏదేని శాసనము, కాంట్రాక్టు లేక పత్రం క్రింద చెల్లించవలసిన ఏదేని మొత్తము;

(ఈ) నియుక్త వ్యక్తి, తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ననుసరించి రూపొందించబడిన ఏదేని పథకం క్రింద హక్కు కలిగి యున్నట్టి ఏదేని మొత్తం,–

చేరియుండును. కాని అందు ఈ క్రిందివి చేరవు–

(1) ఉద్యోగపు నిబంధనల క్రింద చెల్లించవలసిన ప్రతిమూల్యంలో భాగంకానట్టి లేక పక్షకారుల మధ్య జరిగిన ఏదేని అధినిర్ణయం క్రింద లేక పరిష్కారం (సెటిల్‌మెంటు) క్రింద లేక న్యాయస్థానపు ఉత్తరువు క్రింద చెల్లించ వలసినది కానట్టి (లాభాలను పంచుకొను పథకం క్రింద గాని అన్యథాగాని) ఏదేని బోనసు;

(2) ఏదేని గృహవసతి యొక్క లేక *వెలుతురు మరియు నీటి సరఫరా, వైద్య పరిచర్యల ఏర్పాటు యొక్క లేక తదితర సదుపాయం యొక్క విలువ లేక రాజ్య ప్రభుత్వం సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా వేతనాల సంగణన నుండి మినహాయించిన ఏదేని ఇతర సేవయొక్క విలువ;

---

*లైటు

(3) నియామకుడు ఏదేని పింఛను నిధికి లేక భవిష్య నిధికి చెల్లించిన ఏదేని అభిదాయం మరియు దానిపై ప్రాప్తించిన వడ్డీ;

(4) ఏదేని ప్రయాణ బత్యం లేక ఏదేని ప్రయాణపు రాయితీ యొక్క విలువ;

(5) ఎవరేని నియుక్త వ్యక్తి యొక్క ఉద్యోగ స్వభావమును బట్టి అతడు చేయవలసిన ప్రత్యేక ఖర్చును భరించుటకుగాను అతనికి చెల్లించిన ఏదేని మొత్తం; లేక

(6) ఉపఖండం (డీ)లో నిర్దిష్టపరచినవి కాకుండ ఇతర విషయాలలో ఉద్యోగ సమాప్తిపై చెల్లించవలసిన ఏదేని ఉపదానము (గ్రాట్యుయిటీ).

వేతనాల చెల్లింపుకు బాధ్యత. 3. ప్రతి నియామకునికి, తాను నియోగించిన వ్యక్తులకు ఈ చట్టం క్రింద చెల్లించవలసిన వేతనాలన్నిటిని చెల్లించు బాధ్యత ఉండును:

అయితే, (కాంట్రాక్టరు ద్వారా కాకుండ అన్యథా)–

(ఎ) ఫ్యాక్టరీలలో నియుక్తులైన వ్యక్తుల విషయంలో, ఫ్యాక్టరీల

1948 లోని 63. చట్టము, 1948 యొక్క 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) లోని ఖండం (ఎఫ్) క్రింద ఒక వ్యక్తిని ఫ్యాక్టరీ మేనేజరుగా పేర్కొనినచో;

(బి) పారిశ్రామిక లేక ఇతర స్థాపనలో, నియుక్తులైన వ్యక్తుల విషయంలో, పారిశ్రామిక లేక ఇతర స్థాపన యొక్క పర్యవేక్షణ, నియంత్రణలను గూర్చి నియామకునికి బాధ్యుడైన వ్యక్తి వున్నచో;

(సి) (ఫ్యాక్టరీలలో కాకుండా అన్యథా) రైల్వేలపై నియుక్తులైన వ్యక్తుల విషయంలో, నియామకుడు రైల్వే పాలకవర్గమైయుండి రైల్వే పాలక వర్గమే సంబంధిత స్థానిక ప్రాంతానికి ఒక వ్యక్తిని ఈ విషయంలో నామనిర్దేశం చేసినచో,

సందర్భానుసారంగా, అట్లు పేర్కొనబడిన వ్యక్తి, నియామకునికి బాధ్యుడైన వ్యక్తి లేక అట్లు నామనిర్దేశితుడైన వ్యక్తి కూడ అట్టి చెల్లింపుకు బాధ్యుడై ఉండును.

వేతన కాలావధులను నియతం చేయుట. 4. (1) 3వ పరిచ్ఛేదం క్రింద వేతనాల చెల్లింపుకు బాధ్యుడైన ప్రతి వ్యక్తి, ఏ కాలావధుల విషయంలో అట్టి వేతనాలు చెల్లించవలసియుండునో (ఈ చట్టములో వేతన–కాలావధులుగా నిర్దేశింపబడిన) అట్టి కాలావధులను నియతం చేయవలెను.

(2) వేతన–కాలావధి ఏదియు ఒక మాసానికి మించి ఉండరాదు.

వేతనాల చెల్లింపు సమయము. 5. (1) (ఏ) వేయి కంటె తక్కువ మంది వ్యక్తులు నియుక్తులైయున్నట్టి ఏదేని రైల్వేపై, ఏదేని అట్టి ఫ్యాక్టరీ లేక పారిశ్రామిక లేక ఇతర స్థాపనలో నియుక్తుడైన ప్రతి వ్యక్తియొక్క వేతనమును, అది ఏ కాలావధి విషయంలో చెల్లించవలసి ఉండునో, ఆ కాలావధి యొక్క చివరి దినం తరువాత, ఏడవ దినం ముగియు లోపుగా చెల్లించవలెను,

(బి) ఏదేని ఇతర రైల్వేపై, ఇతర ఏదేని ఫ్యాక్టరీ లేక పారిశ్రామిక లేక ఇతర స్థాపనలో నియుక్తుడైన ప్రతి వ్యక్తి యొక్క వేతనమును, అది ఏ కాలావధి విషయంలో చెల్లించవలసి ఉండునో, ఆ కాలావధి యొక్క చివరి దినం తరువాత, పదవ దినం ముగియులోపుగా చెల్లించవలెను:

అయితే, డాకు, రేవు (వార్ఫు) లేక జెట్టీపై లేక గనిలో నియుక్తులైన వ్యక్తుల విషయంలో, సందర్భానుసారంగా, సరుకు ఎక్కించిన లేక సరుకు దింపిన ఓడ లేక వ్యాగన్ల యొక్క (టన్నుల బరువు) లెక్కను అంతిమంగా పూర్తిచేసిన మీదట ఈయవలసినదిగా తేలిన వేతనాల బకాయను అట్లు పూర్తిచేసిన దినం నుండి ఏడవ దినం ముగియు లోపుగా చెల్లించవలెను.

(2) ఎవరేని వ్యక్తియొక్క ఉద్యోగం నియామకునిచే లేక అతని తరఫున సమాప్తి చేయబడినయెడల, అతడు గడించిన వేతనమును, అతని ఉద్యోగం అట్లు సమాప్తమైన దినం నుండి రెండవ పని దినం ముగియు లోపుగా చెల్లించవలెను:

అయితే, ఏదేని స్థాపనను వారాంతపు సెలవు దినమున లేక ఇతర గుర్తింపబడిన సెలవు దినమున కాకుండా ఏదేని ఇతర కారణం వలన మూసివేసినందున ఆ వ్యవస్థలోని ఎవరేని వ్యక్తి ఉద్యోగం సమాప్తి చేయబడినయెడల, అతడు గడించిన వేతనమును, అతని ఉద్యోగం అట్లు సమాప్తమైన దినం నుండి రెండవ దినం ముగియులోపుగా చెల్లించవలెను.

(3) రాజ్య ప్రభుత్వం, సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా, ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచునట్టి మేరకు మరియు అట్టి షరతులకు లోబడి, (ఫ్యాక్టరీలో కాకుండా అన్యథా) ఏదైన రైల్వేపై నియుక్తులైన వ్యక్తులకు లేక కేంద్ర లేక రాజ్య ప్రభుత్వపు ప్రభుత్వ నిర్మాణ శాఖ (పబ్లిక్ వర్క్సుశాఖ)లో దైనిక రేటు కార్మికులుగా నియుక్తులైన వ్యక్తులకు వేతనాలు చెల్లించుటకు బాధ్యుడైన వ్యక్తిని, అట్లు నియుక్తులైన ఎవరేని వ్యక్తుల లేక ఏదేని వర్గమునకు చెంది అట్లు నియుక్తులైన వ్యక్తుల వేతనాల విషయంలో, ఈ పరిచ్ఛేదపు అమలు నుండి మినహాయించవచ్చును:

అయితే, పైన తెల్పిన విధంగా దైనిక రేటు కార్మికులుగా నియుక్తులైన వ్యక్తుల విషయంలో, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించిన పిమ్మట తప్ప అట్టి ఉత్తరువు ఏదియు చేయబడరాదు.

(4) ఉపపరిచ్ఛేదం (2)లో నిబంధనలు వేరు విధంగా ఉన్ననే తప్ప, అన్ని వేతనాలను పని దినముననే చెల్లించవలెను.

6. వేతనాలన్నింటినీ చెలామణిలోనున్న నాణాలలో గాని కరెన్సీ నోట్లలో గాని లేక ఈ రెండింటిలో గాని చెల్లించవలెను:

వేతనాలను చెలామణిలోనున్న నాణెములలో, లేక కరెన్సీ నోట్లలో చెల్లించవలసియుండుట.

అయితే, నియామకుడు, నియుక్తుడైన వ్యక్తి నుండి వ్రాతమూలకమైన ప్రాధికారమును పొంది అతని వేతనమును చెక్కు ద్వారాగాని అతని బ్యాంకు ఖాతాలో దానిని జమకట్టడం ద్వారాగాని అతనికి చెల్లించవచ్చును.

వేతనాల నుండి పట్టుకొనదగినవి. 1890 లోని 9.

7. (1) భారత రైల్వేల చట్టము, 1890 లోని 47వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదం (2) యొక్క నిబంధనలు ఉన్నప్పటికిని, నియుక్తుడైన వ్యక్తియొక్క వేతనమును, ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద ప్రాధికృతమైనవి తప్ప ఏ రకపువైనను తగ్గింపులేవియు చేయకుండ అతనికి చెల్లించవలెను.

విశదీకరణ I:- నియుక్త వ్యక్తిచే నియామకునికి గాని అతని ఏజెంటుకు గాని చెల్లించబడు ప్రతి చెల్లింపును, ఈ చట్టము నిమిత్తం, వేతనము నుండి పట్టుకొనినదిగా భావించవలెను.

విశదీకరణ II :- సరియైన మరియు చాలినంత కారణమునుబట్టి, నియుక్త వ్యక్తిపై, ఈ క్రింది శాస్తులలో ఏదైనను, అనగా:-

(i) (దక్షత అడ్డంకిపై వేతన వృద్ధిని (ఇంక్రిమెంటు) ఆపుటతో సహా) వేతనవృద్ధిని (ఇంక్రిమెంటు) లేక పోన్నతిని (ప్రమోషను) ఆపివేయుట;

(ii) క్రింది పదవికి గాని కాల శ్రేణికిగాని (టైమ్ స్కేలు) కాల శ్రేణిలో క్రింది దశకుగాని తగ్గించుట; లేక

(iii) సస్పెండు చేయుట,

ఫలితంగా వేతనంలో వాటిల్లిన ఏదేని నష్టమును-ఏదేని అట్టి శాస్తి విధింపునకై నియామకుడు రూపొందించిన నియమాలు రాజ్య ప్రభుత్వం ఈ విషయంలో రాజపత్రంలో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి నిబంధనలేవేని ఉన్నచో, వాటికి అనుగుణంగావున్న ఏ సందర్భంలోనైనను-, వేతనం నుండి పట్టుకొనబడినదిగా భావించరాదు.

(2) నియుక్త వ్యక్తియొక్క వేతనం నుండి పట్టుకొను వాటిని ఈ చట్టపు నిబంధనల ననుసరించి మాత్రమే పట్టుకొనవలెను; అవి కేవలం ఈ క్రింది రకపువై యుండవచ్చును, అవేవనగా:-

(ఎ) జుర్మానాలు;

(బి) డ్యూటీకి గైరుహాజరైనందుకు పట్టుకొనునవి:

(సి) నియుక్త వ్యక్తికి అభిరక్షలో నుంచుటకై అభివ్యక్తంగా అప్పగింపబడిన సరుకులకు కలిగిన చెరుపునకు లేక నష్టానికి గాను లేక అతడు లెక్కజూపవలసిన డబ్బును నష్టపోయినందుకు గాను - అట్టి చెరుపు లేక నష్టం నేరుగా అతని నిర్లక్ష్యానికి లేక వ్యతిక్రమానికి ఆపాదించదగినదైనయెడల - పట్టుకొనునవి;

(డి) నియామకుడు, లేక ప్రభుత్వం లేక తత్సమయమున అమలు నందున్న ఏదేని శాసనం క్రింద ఏర్పాటు చేయబడిన ఏదైన గృహ నిర్మాణ సంస్థ (ఆ ప్రభుత్వంగాని, సంస్థగాని నియామకుడు అయినను కాకున్నను) లేక గృహ వసతికొరకు సబ్సిడీ ఇచ్చు కార్యకలాపం సాగించునట్టి, ఈ విషయంలో రాజ్య ప్రభుత్వం రాజపత్రంలో నిర్దిష్టపరచునట్టి ఏదేని ఇతర ప్రాధికారి సమకూర్చిన గృహవసతి కొరకై పట్టుకొనునవి;

(ఇ) రాజ్య ప్రభుత్వంగాని రాజ్య ప్రభుత్వం ఈ విషయంలో నిర్దిష్ట పరచు ఎవరేని అధికారిగాని సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ప్రాధికార మొసగునట్లుగా నియామకుడు సరఫరా చేయునట్టి సదుపాయాలు మరియు సేవల కొరకై పట్టుకొనునవి;

విశదీకరణ:- ఈ ఖండంలో "సేవలు" అను పదపరిధిలో ఉద్యోగం నిమిత్తం అవసరమైన పనిముట్లు, ముడిపదార్థాల సరఫరా చేరదు;

(యఫ్) (ప్రయాణ బత్తెం లేక వాహన బత్తెం కొరకైన అడ్వాన్సులతో సహా) ఎటువంటివైనను అడ్వాన్సులను, వాటి విషయంలో రావలసిన వడ్డీని వసూలుచేయుటకు లేక వేతనాల అదనపు చెల్లింపులను సర్దుబాటు చేయుటకు పట్టుకొనునవి;

(యఫ్‌యఫ్) రాజ్య ప్రభుత్వం ఆమోదించిన నియమాల ననుసరించి శ్రామికుల సంక్షేమానికై ఏర్పాటు చేసిన ఏదేని నిధి నుండి ఇచ్చిన అప్పులను వాటి విషయంలో రావలసిన వడ్డీని రాబట్టుకొనుటకు పట్టుకొనునవి;

(యఫ్‌యఫ్‌యఫ్) గృహ నిర్మాణం కొరకు లేక రాజ్య ప్రభుత్వం ఆమోదించిన ఇతర ప్రయోజనాల కొరకు ఇచ్చిన అప్పులను, వాటి విషయంలో రావలసిన వడ్డీని రాబట్టు కొనుటకు పట్టుకొనునవి;

(జి) నియుక్త వ్యక్తి చెల్లించవలసిన ఆదాయపు పన్నుకొరకై పట్టుకొనునవి;

(హెచ్) న్యాయస్థానపు ఉత్తరువు ననుసరించి లేక అట్టి ఉత్తరువు చేయుటకు సమర్థతగల ఇతర ప్రాధికారి ఉత్తరువు ననుసరించి పట్టుకొనవలసినవి;

(ఐ) భవిష్య నిధుల చట్టము, 1925 వర్తించు ఏదేని భవిష్య నిధి లేక 1925 లోని 19.
భారత ఆదాయ పన్ను చట్టము, 1922 యొక్క 58-ఎ పరిచ్ఛేదంలో నిర్వచింపబడిన 1922 లోని 11.
ఏదేని గుర్తింపు పొందిన భవిష్యనిధి లేక ఈ విషయంలో రాజ్య ప్రభుత్వం ఆమోదించి, అట్టి ఆమోదం కొనసాగుచున్నపుడు, ఏదేని భవిష్య నిధికి చందా ఇచ్చుటకు, ఆ నిధి నుండి తీసుకొనిన అడ్వాన్సులను తిరిగి చెల్లించుటకు పట్టుకొన వలసినవి;

(జె) ప్రభుత్వంగాని ఈ విషయంలో ప్రభుత్వం నిర్దిష్టపరచిన ఎవరేని అధికారిగాని ఆమోదించిన సహకార సంఘాలకు లేక భారత తపాలా కార్యాలయం నిర్వహించు భీమా పథకానికి చెల్లింపుల కొరకు పట్టుకొనునవి;

(కె) జీవిత భీమా నిగమ చట్టము, 1956 క్రింద స్థాపితమైన భారత 1956 లోని 31.
జీవిత భీమా నిగమమునకు నియుక్త వ్యక్తియొక్క జీవిత భీమా పాలసీపై ఏదేని ప్రీమియమును చెల్లించుటకు గాని భారత ప్రభుత్వం లేక ఏదైన రాజ్య ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయుటకు గాని లేక ఏదేని అట్టి ప్రభుత్వపు ఏదేని పొదుపు పథకం యొక్క సంసిద్ధికొరకు ఏదేని తపాలా కార్యాలయ పొదుపు బ్యాంకులో డిపాజిటు చేయుటకు గాని అతడు వ్రాతమూలకంగా ఇచ్చిన ప్రాధికారంతో పట్టుకొనునవి;

(కెకె) నియామకుడుగాని కార్మిక సంఘాల (ట్రేడు యూనియన్ల)
1926 లోని 16· చట్టము, 1926 క్రింద రిజిస్టరయిన కార్మిక సంఘం (ట్రేడు యూనియను) గాని నియుక్త వ్యక్తుల లేక వారి కుటుంబ సభ్యుల, లేక ఉభయుల సంక్షేమం కొరకై ఏర్పాటు చేసినట్టి మరియు రాజ్య ప్రభుత్వం గాని ఈ విషయంలో రాజ్య ప్రభుత్వం నిర్దిష్టపరచిన ఎవరేని అధికారి గాని ఆమోదించినట్టి ఏదేని నిధికి, అట్టి ఆమోదం కొనసాగుచున్నప్పుడు, నియుక్త వ్యక్తి చెల్లించవలసిన అభిదాయం కొరకు అతడు వ్రాతమూలకంగా ఇచ్చిన ప్రాధికారంతో పట్టుకొనునవి;

1926 లోని 16· (కెకెకె) కార్మిక సంఘాల (ట్రేడు యూనియన్ల) చట్టము, 1926 క్రింద రిజిస్టరైన ఏదేని కార్మిక సంఘంలో సభ్యత్వం కొరకై నియుక్త వ్యక్తి చెల్లించవలసిన ఫీజుకొరకు అతడు వ్రాతమూలకంగా ఇచ్చిన ప్రాధికారంతో పట్టుకొనునవి;

(యల్) విశ్వసనీయ పూచీకత్తు బాండ్లపై భీమా ప్రీమియముల చెల్లింపుకొరకు పట్టుకొనునవి;

(యమ్) నియుక్త వ్యక్తి, నకిలీ లేక చెల్లని నాణాలనుగాని వికృపిత మైన లేక కూటరచితమైన కరెన్సీనోట్లను గాని స్వీకరించునందువల్ల రైల్వే పాలక వర్గానికి వాటిల్లిన నష్టాలను రాబట్టుకొనుటకై పట్టుకొనునవి;

(యన్) ప్రయాణీకుల రైలు కిరాయి, సరుకుల కిరాయి, డెమరేజి, రేవు సుంకం (వార్ఫేజీ) మరియు క్రేను చార్జీ (క్రేనేజీ)ల బాపతునన్నైనను ఆహార పానీయ శాలల్లో, ఆహార పదార్థాల విక్రయం బాపతునన్నైనను, ధాన్యపు కొట్లలో దినుసుల విక్రయం బాపతునన్నైనను ఇతర విధంగాన్నైనను, రైల్వే పాలకవర్గానికి రావలసిన సముచిత చార్జీలను నియుక్త వ్యక్తి ధరల పట్టీని (ఇన్వాయిస్) బిల్లును తయారుచేయనందున గాని, అట్టి ఛార్జీలను వసూలు చేయనందున గాని, వాటికి లెక్క చూపనందునగాని రైల్వే పాలకవర్గానికి వాటిల్లిన నష్టాలను రాబట్టుకొనుటకు పట్టుకొనునవి;

(ఓ) నియుక్త వ్యక్తి, ఏదేని రిబేట్లు ఇమ్మటగాని, వాపసు చెల్లించుట గాని, తప్పుగా చేసినందువల్ల రైల్వే పాలకవర్గానికి వాటిల్లిన నష్టాలను – అట్టి నష్టం నేరుగా అతని నిర్లక్ష్యానికి లేక వ్యతిక్రమానికి ఆపాదింపదగినదైన యెడల – రాబట్టుకొనుటకు పట్టుకొనునవి;

(పి) ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధికిగాని కేంద్ర ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి ఇతర నిధికిగాని అభిదాయం చేయుటకు నియుక్త వ్యక్తి వ్రాతమూలకంగా యిచ్చిన ప్రాధికారంతో పట్టుకొనునవి;

(క్యూ) కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగుల మేలుకొరకు రూపొందించిన ఏదేని భీమా పథకానికై అభిదాయం చేయుటకు పట్టుకొనునవి·

(3) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికినీ, ఎవరేని నియుక్త వ్యక్తి వేతనం నుండి ఏదేని వేతన – కాలావధిలో ఉపపరిచ్ఛేదం (2) క్రింద పట్టుకొనదగు మొత్తం రుణము·

(i) అట్లు పట్టుకొనబడినవి పూర్తిగా గాని కొంత గాని ఉపపరిచ్ఛేదం (2) యొక్క ఖండం (జె) క్రింద సహకార సంస్థలకు చెల్లించవలసిన చెల్లింపుల కొరకు పట్టుకొనబడినవైనయెడల, అట్టి వేతనంలో డెబ్బది అయిదు శాతానికి మించరాదు; మరియు

(ii) ఏదేని ఇతర సందర్భంలో, అట్టి వేతనంలో యేబది శాతానికి మించరాదు:

అయితే, ఉపపరిచ్ఛేదం (2) క్రింద పట్టుకొనుటకు ప్రాధికార మొసగబడిన వాటన్నింటి మొత్తం, వేతనంలో డెబ్బది అయిదు శాతానికిగాని సందర్భాను సారంగా యేబది శాతానికి గాని మించి ఉన్నయెడల, ఆ మించిన మొత్తమును విహిత రీతిగా రాబట్టుకొనవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదంలో నున్నదేదియు భారత రైల్వేల చట్టము, 1890 కాకుండ తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనం క్రింద నియుక్త వ్యక్తి చెల్లించవలసిన ఏదేని మొత్తమును అట్టి వ్యక్తి వేతనం నుండి గాని ఇతర విధంగా గాని రాబట్టుకొనుటకు నియామకుని నివారించునదిగా అన్వయించరాదు. 1890 లోని 9.

8. (1) రాజ్య ప్రభుత్వం లేక విహిత ప్రాధికారం యొక్క పూర్వామోదంతో నియామకుడు ఉపపరిచ్ఛేదం (2) క్రింది నోటీసు ద్వారా నిర్దిష్టపరచిన కార్యములు మరియు కార్యలోపములు నియుక్త వ్యక్తి చేసిన వాటి విషయంలో తప్ప, ఏ నియుక్త వ్యక్తిపై గాని ఎట్టి జుర్మానా విధించబడరాదు. జుర్మానాలు.

(2) అట్టి కార్యములను, కార్యలోపములను నిర్దిష్టపరచుచు ఒక నోటీసును, ఉద్యోగం నిర్వహించుచున్న ఆవరణలోగాని, (ఫ్యాక్టరీలో కాకుండ అన్యథా) రైల్వేపై నియుక్తులైన వ్యక్తుల విషయంలో విహితపరచిన స్థలంలో లేక స్థలాల్లో గాని విహితరీతిలో ప్రదర్శించవలెను.

(3) ఏ నియుక్త వ్యక్తిపైనైనను ఎట్టి జుర్మానాగాని, అది ఎందుకు విధింపబడరాదో సంజాయిషీ నిచ్చుటకు అతనికి అవకాశమొసగిననే తప్ప, లేక జుర్మానాలు విధించుటకై విహిత ప్రక్రియ ననుసరించి కాకుండ ఇతర విధంగా విధించబడరాదు.

(4) ఎవరేని నియుక్త వ్యక్తిపై ఏదేని ఒక వేతన కాలావధిలో విధించదగు జుర్మానా యొక్క మొత్తం రొక్కము, ఆ వేతన కాలావధికి అతనికి చెల్లించవలసిన వేతనంలో మూడు శాతానికి సమానమైన మొత్తానికి – మించరాదు.

(5) పదునైదు సంవత్సరాలలోపు వయస్సుగల ఏ నియుక్త వ్యక్తిపై గాని ఎట్టి జుర్మానా విధించబడరాదు.

(6) ఎవరేని నియుక్త వ్యక్తిపై విధించబడిన జుర్మానా ఏదియు కిస్తుల ద్వారా గాని లేక ఆ జుర్మానా విధించిన దినం నుండి అరువది దినములు ముగిసిన తరువాత గాని అతని నుండి వసూలు చేయబడరాదు.

(7) ప్రతి జుర్మానా, అది ఏ కార్యం లేక కార్యలోపం చేసిన విషయంలో విధింపబడినదో అట్టి కార్యం లేక కార్యలోపం జరిగిన దినమున విధింపబడినట్లు భావించవలెను.

(8) 3వ పరిచ్ఛేదం క్రింద వేతనాల చెల్లింపుకు బాధ్యుడైన వ్యక్తి, విహిత ప్రరూపంలో నిర్వహించునట్టి రిజిస్టరులో జుర్మానాలన్నిటిని, వాటి వసూళ్లను వ్రాసియుంచవలెను. అట్టి వసూళ్లను ఫ్యాక్టరీలోని లేక వ్యవస్థలోని నియుక్త వ్యక్తుల మేలుకొరకు విహిత ప్రాధికారి ఆమోదించు ప్రయోజనాల కొరకు మాత్రమే వినియోగించవలెను.

<u>విశదీకరణ</u>:- ఏదేని రైల్వేపై లేక ఫ్యాక్టరీలో గాని పారిశ్రామిక లేక ఇతర స్థాపనలోగాని నియుక్తులైన వ్యక్తులు ఒకే యాజమాన్యం క్రింద నియుక్తులైన సిబ్బందిలోని భాగమై వున్నపుడు, అట్టి వసూళ్లన్నింటినీ మొత్తం సిబ్బంది కొరకై నిర్వహింపబడు సామాన్య నిధికి జమకట్టవచ్చును. అయితే, ఆ నిధిని విహిత ప్రాధికారి ఆమోదించేనట్టి ప్రయోజనముల కొరకు మాత్రమే వినియోగించవలెను.

డ్యూటీకి గైరు హాజరైనందుకు పట్టుకొనునవి.

9. (1) నియుక్త వ్యక్తి, తన ఉద్యోగపు నిబంధనల ననుసరించి, ఏ స్థలంలో లేక స్థలాలలో పని చేయవలసియున్నదో అట్టి స్థలంలో లేక స్థలాలలో, అతడు పని చేయవలసిన పూర్తి కాలావధిపాటు గాని అందు ఏదేని కొంతకాలంపాటు గాని అతడు గైరుహాజరైన కారణం వలన, మాత్రమే 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) లోని ఖండం (బి) క్రింద పట్టుకొనవచ్చును.

(2) ఏ వేతన కాలావధికి అట్లు పట్టుకొనబడునో ఆ వేతన కాలావధి విషయంలో నియుక్త వ్యక్తికి చెల్లించవలసిన వేతనంలో అట్లు పట్టుకొను మొత్తమునకు ఉండు అనుపాతం, ఏ సందర్భంలోను, అట్టి వేతన కాలావధి లోపల అతడు తన ఉద్యోగ నిబంధనల ననుసరించి పనిచేయవలసియుండిన పూర్తి కాలావధిలో అతడు గైరుహాజరైన కాలావధికి ఉండు అనుపాతం కంటె ఎక్కువ ఉండరాదు:

అయితే, రాజ్య ప్రభుత్వం ఈ విషయంలో చేసిన ఏవేని నియమాలకు లోబడి, పది లేక అంతకెక్కువ నుండి నియుక్త వ్యక్తులు కలిసి యోచనచేసి, తగు నోటీసు ఈయకుండా (అనగా తమ ఉద్యోగ కాంట్రాక్టుల నిబంధనల క్రింద ఈయవలసిన నోటీసు ఈయకుండ) మరియు యుక్తమైన కారణం లేకుండ గైరు హాజరైనచో, ఎవరైన అట్టి వ్యక్తి నుండి పట్టుకొనవలసిన దానిలో అతని ఎనిమిది దినముల వేతనమునకు మించకుండ, తగు నోటీసుకు బదులుగా నియామకునికి ఏవేని అట్టి నిబంధనల ననుసరించి రావలసినట్టి మొత్తము చేరియుండవచ్చును.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదం నిమిత్తం, నియుక్త వ్యక్తి తాను పని చేయవలసిన స్థలంలో హాజరయి ఉన్నను హాజరు-సమ్మెను పురస్కరించుకొని గాని ఆ పరిస్థితులలో యుక్తం కానట్టి ఏదేని కారణంపై గాని తన పని చేయుటకు అతడు నిరాకరించినచో, అతడు అట్టి స్థలంలో గైరుహాజరైనట్లు భావించవలెను.

చెరుపు లేక నష్టంకొరకై పట్టుకొనునవి.

10. (1) 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) లోని ఖండం (సి) లేక ఖండం (ఓ) క్రింద పట్టుకొనినది, నియుక్త వ్యక్తి నిర్లక్ష్యము లేక వ్యతిక్రమము వలన నియామకునికి కలిగిన చెరుపు లేక నష్టం యొక్క మొత్తమునకు మించియుండరాదు.

(1ఎ) 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) లోని ఖండం (సి) లేక ఖండం (యమ్) లేక ఖండం (యన్) లేక ఖండం (ఓ) క్రింద పట్టుకొనుట, ఎందుకు పట్టుకొనరాదో సంజాయిషీ ఇచ్చుకొనుటకై నియుక్త వ్యక్తికి అవకాశ మొసగిననే తప్ప లేక అట్టివి విహిత ప్రక్రియ ననుసరించి కాకుండ ఇతర విధంగా పట్టుకొనరాదు.

(2) 3వ పరిచ్ఛేదం క్రింద వేతనాల చెల్లింపుకు బాధ్యుడైన వ్యక్తి, విహిత ప్రరూపములో ఒక రిజిస్టరును నిర్వహించి అందు అట్లు పట్టుకొనిన వాటన్నిటిని, వాటి వసూళ్లను వ్రాసియుంచవలెను.

11. నియుక్త వ్యక్తి, ఉద్యోగ నిబంధనగా గాని ఇతర విధంగా గాని గృహ వసతిని, సదుపాయమును లేక సేవను అంగీకరించిననే తప్ప, అతని వేతనం నుండి 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) యొక్క ఖండం (డి) లేక ఖండం (ఇ) క్రింద పట్టుకొనరాదు; అట్లు పట్టుకొనినది సమకూర్చిన గృహవసతి, సదుపాయము లేక సేవయొక్క విలువకు సమానమగు మొత్తమునకు మించియుండరాదు; సదరు ఖండం (ఇ) క్రింద పట్టుకొను దాని విషయంలో, అది రాజ్య ప్రభుత్వం విధించు నట్టి షరతులకు లోబడి ఉండవలెను. సమకూర్చిన సేవలకొరకు పట్టుకొనునవి.

12. 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) యొక్క ఖండం (యఫ్) క్రింద పట్టుకొనునవి ఈ క్రింది షరతులకు లోబడి ఉండవలెను. అవేవనగా:- అడ్వాన్సుల వసూలుకొరకు పట్టుకొనునవి.

(ఎ) ఉద్యోగం ప్రారంభమగుటకు పూర్వం ఇచ్చిన అడ్వాన్సు డబ్బును, పూర్తి వేతన కాలావధికి సంబంధించి మొదటి వేతనపు చెల్లింపు నుండి వసూలు చేయవలెను. అయితే, ప్రయాణపు ఖర్చులకై యిచ్చినట్టి అడ్వాన్సులను వసూలు చేయరాదు;

(ఎఎ) ఉద్యోగం ప్రారంభమైన తరువాత, ఇచ్చిన అడ్వాన్సు డబ్బును రాజ్య ప్రభుత్వం విధించు షరతులకు లోబడి వసూలు చేయవలసియుండును;

(బి) ఇదివరకే గడించియుండని వేతనపు అడ్వాన్సులను అట్టి అడ్వాన్సులను ఏమేరకు ఈయవచ్చును, మరియు వాటిని ఎన్ని కిస్తులలో వసూలు చేయవచ్చును అను దానిని క్రమబద్ధం చేయుచు రాజ్య ప్రభుత్వం చేసిన ఏవేని నియమాలకు లోబడి వసూలు చేయవలసియుండును.

12-ఎ. 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) లోని ఖండం (ఎఫ్ఎఫ్) క్రింద ఇచ్చిన అప్పుల వసూలు కొరకై పట్టుకొనునవి, అట్టి అప్పులను ఏమేరకు ఈయవచ్చును, మరియు వాటిపై ఎంత రేటు వడ్డీ చెల్లించవలసియుండును అను దానిని క్రమబద్ధం చేయుచు రాజ్య ప్రభుత్వం చేసిన ఏవేని నియమాలకు లోబడి యుండును. అప్పుల వసూలు కొరకు పట్టుకొనునవి.

13. 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) లోని ఖండం (జె) మరియు ఖండం (కె) క్రింద పట్టుకొనునవి, రాజ్య ప్రభుత్వం విధించునట్టి షరతులకు లోబడి యుండును. సహకార సంఘాలకు, భీమా పథకాలకు చెల్లించుటకొరకు పట్టుకొనునవి.

13-ఎ. (1) ప్రతి నియామకుడు విహితపరచబడినట్టి రిజిస్టర్లను మరియు రికార్డులను అట్టి ప్రరూపంలో నిర్వహించవలెను. వాటిలో తాను నియుక్తం చేసిన వ్యక్తులు, వారు చేసిన పని, వారికి చెల్లించిన వేతనాలు, వారి వేతనాల నుండి పట్టుకొనునవి, వారు యిచ్చిన రసీదులు,- వీటన్నిటి గూర్చిన వివరాలను, మరియు విహితపరచిన ఇతర వివరాలను, వ్రాయవలెను. రిజిస్టర్లు, మరియు రికార్డుల నిర్వహణ.

(2) ఈ పరిచ్ఛేదం క్రింద నిర్వహించవలసిన ప్రతి రిజిస్టరును, మరియు రికార్డును, ఈ చట్టము నిమిత్తం, వాటిలో ఆఖరి నమోదు చేసిన తేదీ తరువాత మూడు సంవత్సరాల కాలావధిపాటు భద్రపరచవలెను.

ఇన్‌స్పెక్టర్లు. 1948 లోని 63.

14. (1) ఫ్యాక్టరీల చట్టము, 1948 యొక్క 8వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదం (1) క్రింద నియమింపబడిన ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు, తనకు కేటాయించిన స్థానిక హద్దుల లోపల గల ఫ్యాక్టరీలన్నిటి విషయంలోను ఈ చట్టము నిమిత్తం ఇన్‌స్పెక్టరుగా ఉండును.

(2) రాజ్య ప్రభుత్వం (ఫ్యాక్టరీలో కాకుండ అన్యథా) ఈ చట్టము వర్తించునట్టి రైల్వేపై నియుక్తులైన వ్యక్తులందరి విషయంలో, ఈ చట్టము నిమిత్తం ఇన్‌స్పెక్టర్లను నియమించవచ్చును.

(3) రాజ్య ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా తాము సబబని భావించునట్టి ఇతర వ్యక్తులను ఈ చట్టము నిమిత్తం ఇన్‌స్పెక్టర్లుగా నియమించవచ్చును, వారు ఏయే స్థానిక హద్దులలోపల మరియు ఏయే రకాల ఫ్యాక్టరీలు మరియు పారిశ్రామిక లేక ఇతర స్థాపనల విషయంలో తమ కృత్యములను నిర్వర్తించవచ్చునో నిశ్చయించవచ్చును.

(4) ఇన్‌స్పెక్టరు,-

(ఎ) ఈ చట్టపు నిబంధనలు గాని దీని క్రింద చేసిన నియమాలు గాని పాటింపబడుచున్నవా లేదా అని తెలిసికొనుటకు గాను తాను సబబని తలచు పరీక్ష జరిపి పరిశీలన చేయవచ్చును;

(బి) తాను సబబని తలచునట్టి సహాయం ఏదేని ఉన్నచో, అట్టి సహాయంతో, ఈ చట్టపు ఉద్దేశములను నెరవేర్చు నిమిత్తం యుక్తమైన ఏవేళ యందైనను ఏదేని రైల్వే, ఫ్యాక్టరీ లేక పారిశ్రామిక లేక ఇతర స్థాపన యొక్క ఏదేని ఆవరణలో ప్రవేశించి తనిఖీచేసి సోదా చేయవచ్చును;

(సి) ఏదేని రైల్వేపై లేక ఏదేని ఫ్యాక్టరీ లేక పారిశ్రామిక లేక ఇతర స్థాపనలో నియుక్తులైన వ్యక్తులకు వేతనాల చెల్లింపును పర్యవేక్షించవచ్చును;

(డి) ఈ చట్టము ననుసరించి నిర్వహించిన ఏదేని రిజిస్టరును గాని రికార్డును గాని విహితపరచినట్టి స్థలంలో దాఖలు చేయవలెనని వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా కోరవచ్చును, మరియు ఈ చట్ట ప్రయోజనాలను నెరవేర్చుటకై ఆవశ్యకమని తాను భావించునట్టి ఎవరేని వ్యక్తుల కథనములను అప్పటికప్పుడే గాని ఇతర విధంగాగాని తీసికొనవచ్చును;

(ఈ) ఎవరేని నియామకుడు చేసినాడని తాను విశ్వసించుటకు కారణమున్నట్టి ఈ చట్టము క్రింది అపరాధమునకు సంబంధించినవని తాను భావించునట్టి రిజిస్టర్లను లేక దస్తావేజులను అభిగ్రహించవచ్చును లేక వాటి భాగాల నకళ్లు తీసికొనవచ్చును;

(ఎఫ్) విహితపరచినట్టి ఇతర అధికారములను వినియోగించవచ్చును:

అయితే, ఈ ఉపపరిచ్ఛేదం క్రింద ఏ వ్యక్తిని గాని, తనను నేరముకో ఇరికించు వైఖరిగల ఏదేని ప్రశ్నకు జవాబు చేయువలెనని లేదా అట్టి దేనైనను చెప్పవలెనని బలవంత పెట్టరాదు.

(4-ఎ) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క నిబంధనలు సదరు స్మృతి యొక్క 94వ పరిచ్ఛేదం క్రింద జారీయైన వారంటు యొక్క ప్రాధికారం క్రింద చేయు ఏదేని సోదాకు లేక అభిగ్రహణకు వర్తించు విధంగానే వీలైనంత మేరకు, ఈ ఉపపరిచ్ఛేదం క్రింది ఏదేని సోదాకు గాని అభిగ్రహణకు గాని వర్తించును. 1974 లోని 2.

(5) ప్రతి ఇన్‌స్పెక్టరును, భారత శిక్షా స్మృతి యొక్క భావపరిధిలో ఒక పబ్లికు సేవకుడుగా భావించవలెను. 1960 లోని 45.

ఇన్‌స్పెక్టర్లకు సమకూర్చాల్సిన సౌకర్యాలు.

14-ఎ. ప్రతి నియామకుడు, ఇన్‌స్పెక్టరుకు ఈ చట్టము క్రింద దేనిలోనైనను ప్రవేశించి, తనిఖీ, పర్యవేక్షణ, పరీక్ష లేక పరిశీలన చేయుటకై యుక్తమైన సౌకర్యాలన్నిటిని సమకూర్చవలెను.

వేతనాల నుండి పట్టుకొనినందున లేదా వేతనాల చెల్లింపులో జాప్యము జరిగినందున ఉత్పన్నమైన క్లెయిములు మరియు విద్వేషపూర్వకమైన లేక వేసరించునట్టి క్లెయిములకు శాస్తి.

15. (1) రాజ్య ప్రభుత్వం, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 (1974లోని 14) క్రింద లేక పారిశ్రామిక వివాదాల దర్యాప్తు మరియు పరిష్కారమునకు సంబంధించి రాజ్యంలో అమలునందున్న ఏదేని తత్సమానమైన శాసనం క్రింద ఏర్పాటైన ఏదేని శ్రామిక న్యాయస్థానంలో లేక పారిశ్రామిక ట్రిబ్యునలులో అధ్యక్షత వహించు అధికారినిగాని, ఎవరేని కార్మికుల నష్టపరిహార కమీషనరును గాని సివిలు న్యాయస్థానపు న్యాయాధీశుడుగా లేక వైతనిక మేజిస్ట్రేటుగా అనుభవంగల ఇతర అధికారిగాని ఏదేని నిర్దిష్ట ప్రాంతంలో నియుక్తులైన లేక చెల్లింపు పొందుచున్న వ్యక్తుల వేతనాల నుండి పట్టుకొనినందున లేక వేతనాల చెల్లింపులో జాప్యం జరిగినందున ఏర్పడిన క్లెయిములన్నిటిని, అట్టి క్లెయిములకు అనుషంగికమైన విషయాలన్నిటితో సహా, ఆకర్ణించి, నిర్ణయము నొసగుటకు ఆ ప్రాంతపు ప్రాధికారిగా రాజపత్రంలో అధిసూచన ద్వారా నియమించవచ్చును:

అయితే, రాజ్య ప్రభుత్వం, ఏదేని నిర్దిష్ట ప్రాంతానికై ఒకరి కంటె ఎక్కువ ప్రాధికారులను నియమించుట అవశ్యకమని భావించునెడల, అట్లు నియమించవచ్చును మరియు ఈ చట్టము క్రింద వారు నిర్వర్తించవలసిన పనిని పంపిణీ చేయుటకు లేక కేటాయించుటకై సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా నిబంధన చేయవచ్చును.

(2) ఈ చట్టపు నిబంధనలకు విరుద్ధంగా, ఎవరేని నియుక్త వ్యక్తి వేతనం నుండి ఏదేని పట్టుకొనబడినయెడల లేక ఏదేని వేతనం చెల్లించుటలో జాప్యం జరిగినయెడల, అట్టి వ్యక్తి స్వయంగా గాని, అతని తరఫున వ్యవహరించుటకు వ్రాతమూలకంగా ప్రాధికారం పొందిన ఎవరేని న్యాయవాది లేక రిజిస్టరైన కార్మిక సంఘం (ట్రేడు యూనియను) యొక్క ఎవరేని అధికారి, లేక ఈ చట్టము క్రింద ఎవరేని ఇన్‌స్పెక్టరు లేక ఉపపరిచ్ఛేదం (1) క్రింద నియమించబడిన ప్రాధికారి అనుజ్ఞతో వ్యవహరించుచున్న ఎవరేని వ్యక్తిగాని ఉపపరిచ్ఛేదం (3) క్రింద ఆదేశం కొరకు అట్టి ప్రాధికారికి దరఖాస్తు పెట్టుకొనవచ్చును:

అయితే, అట్టి ప్రతి దరఖాస్తును, వేతనం నుండి పట్టుకొనిన తేదీ నుండి గాని సందర్భానుసారంగా, వేతనం ఏ తేదీన చెల్లించవలసియుండెనో ఆ తేదీ నుండి గాని పన్నెండు మాసాల లోపల పెట్టుకొనవలెను:

అంతేగాక ఏదేని దరఖాస్తును అట్టి కాలావధి లోపల పెట్టుకుండుటకు చాలినంత కారణమున్నదని. దరఖాస్తుదారు ఆ ప్రాధికారిని తృప్తిపరచినపుడు ఆ దరఖాస్తును సదరు పన్నెండు మాసాల కాలావధి దాటిన తరువాత కూడ స్వీకరించ వచ్చును.

(3) ఉపపరిచ్ఛేదం (2) క్రింద ఏదేని దరఖాస్తును గ్రహించినపుడు, ఆ ప్రాధికారి, దరఖాస్తుదారును, నియామకుని లేక 3వ పరిచ్ఛేదం క్రింద వేతనాల చెల్లింపుకు బాధ్యుడైన ఇతర వ్యక్తిని ఆకర్ణించవలెను, లేక ఆకర్ణింపబడుటకు వారికి అవకాశము నొసగవలెను, మరియు ఆవశ్యకమగునట్టి అదనపు పరిశీలన (ఏదైన ఉన్నచో) జరిపి, ఈ చట్టము క్రింద అట్టి నియామకుడు గాని ఇతర వ్యక్తిగాని లోనైయుండునట్టి ఏదేని ఇతర శాస్తికి భంగం వాటిల్లకుండ, నియుక్త వ్యక్తికి పట్టుకొనిన మొత్తమును వాపసు చెల్లించవలెనని లేక జాప్యం జరిగిన వేతనమును చెల్లించవలెనని మరియు దానితోపాటు, పట్టుకొనిన మొత్తం విషయంలో ఆ మొత్తానికి పదిరెట్లకు మించకుండ మరియు జాప్యం జరిగిన వేతనం విషయంలో ఇరవై అయిదు రూపాయలకు మించకుండ,- ప్రాధికారి సబబని తలచునట్టి నష్ట పరిహారమును కూడ చెల్లించవలెనని ఆదేశించవచ్చును; పట్టుకొనిన మొత్తం లేక జాప్యం జరిగిన వేతనం దరఖాస్తును పరిష్కారం చేయుటకు పూర్వమే చెల్లించబడి నప్పటికినీ ఇరవై అయిదు రూపాయలకు మించకుండ ప్రాధికారి సబబని తలచునట్టి నష్టపరిహారమును చెల్లించవలెనని ఆదేశించవచ్చును:

అయితే, జాప్యంచేసిన వేతనాల విషయంలో ఆ జాప్యం-

(ఎ) నియుక్త వ్యక్తికి చెల్లించవలసిన మొత్తమును గూర్చి సద్భావ పూర్వకమైన తప్పు జరిగినందున లేక సద్భావపూర్వకమైన వివాదం ఉన్నందున, లేక

(బి) వేతనాల చెల్లింపుకు బాధ్యుడైన వ్యక్తి యుక్తమైన జాగరూకత వహించినప్పటికిని సత్వర చెల్లింపు చేయుటకు వీలుకాని అత్యయిక పరిస్థితి ఏర్పడి నందున లేక అసాధారణ పరిస్థితులు నెలకొని ఉన్నందున, లేక

(సి) నియుక్త వ్యక్తి చెల్లింపు కొరకు దరఖాస్తు పెట్టుకొననందున, లేక చెల్లింపును స్వీకరించనందున

జరిగినదని ప్రాధికారి తృప్తిచెందినచో, నష్టపరిహారమును చెల్లించుటకై ఆదేశ మేదియు చేయరాదు.

(4) ఈ పరిచ్ఛేదం క్రింద దరఖాస్తును ఆకర్ణించు ప్రాధికారి-

(ఎ) దరఖాస్తు విద్వేషపూర్వకముగ లేక వేసరించుటకై పెట్టుకొన బడినదని అభిప్రాయపడినచో, దరఖాస్తును పెట్టుకొనిన వ్యక్తి ఏబది రూపాయలకు మించని శాస్తిని నియామకునికి గాని వేతనాల చెల్లింపుకు బాధ్యుడైన ఇతర వ్యక్తికి గాని చెల్లించవలెనని ఆ ప్రాధికారి ఆదేశించవచ్చును; లేక

(బి) ఉపపరిచ్ఛేదం (3) క్రింద నష్టపరిహారమును చెల్లించవలెనని ఆదేశించిన ఏ కేసులోనైనను దరఖాస్తుదారును ఈ పరిచ్ఛేదం క్రింద పరిహారం కోరునట్లు చేసి ఉండవలసిందికాదని అభిప్రాయపడినచో, నియామకుడుగాని వేతనాల చెల్లింపుకు బాధ్యుడైన ఇతర వ్యక్తిగాని రాజ్య ప్రభుత్వమునకు ఏబది రూపాయ లకు మించని శాస్తిని చెల్లించవలెనని ఆ ప్రాధికారి ఆదేశించవచ్చును.

(4-ఎ) ఎవరేని వ్యక్తి లేక వ్యక్తులు నియామకుని లేక నియుక్త వ్యక్తి యొక్క శాసనిక ప్రతినిధియై లేక శాసనిక ప్రతినిధులై యుండుటను గూర్చి ఏదేని వివాదం ఉన్నయెడల, అట్టి వివాదంపై ప్రాధికారి ఒసగిన నిర్ణయం అంతిమమై యుండును.

(4-బి) ఈ పరిచ్ఛేదం క్రింది ఏదేని పరిశీలనను భారత శిక్షా స్మృతి యొక్క 193వ, 219వ, మరియు 223వ పరిచ్ఛేదాల భావపరిధిలో ఒక న్యాయిక చర్యగా భావించవలెను. 1860 లోని 45.

(5) ఈ పరిచ్ఛేదం క్రింద చెల్లించవలెనని ఆదేశించిన ఏదేని మొత్తము-

(ఎ) ప్రాధికారి మేజిస్ట్రేటు అయినచో, మేజిస్ట్రేటుగా తాను విధించిన జుర్మానా అయివుండిన ఎట్లో అట్లే, ప్రాధికారి వసూలు చేయవచ్చును, మరియు

(బి) ప్రాధికారి మేజిస్ట్రేటు కానిచో, ప్రాధికారి ఈ విషయంలో ఏ మేజిస్ట్రేటుకు దరఖాస్తు చేయునో ఆ మేజిస్ట్రేటు, అది ఆ మేజిస్ట్రేటుచే విధింపబడిన జుర్మానా అయివుండిన ఎట్లో అట్లే, వసూలు చేయవచ్చును.

16. (1) నియుక్తులైన వ్యక్తులు ఒకే స్థాపనకు చెందియుండి, ఒకే కారణమునకు గాను మరియు ఒకే వేతన కాలావధి లేక కాలావధులలో ఈ చట్టమును ఉల్లంఘించుచూ వారి వేతనాల నుండి పట్టుకొనబడియుండినచో లేక ఒకే వేతన కాలావధికైన లేక కాలావధులకైన వారి వేతనాలు 5వ పరిచ్ఛేదం క్రింద నియతం చేయబడిన దినం తరువాత చెల్లింపకయుంచబడినచో, వారు చెల్లింపు పొందని ఒకే బృందానికి చెందిన వారని చెప్పబడుదురు. చెల్లింపుపొందని బృందము నుండి క్లెయిములకు సంబంధించి ఒకే దరఖాస్తు.

(2) చెల్లింపుపొందని ఒకే బృందానికి చెందిన నియుక్తులైన వ్యక్తులెంత మందియైనను, వారి తరఫున లేక వారి విషయంలో 15వ పరిచ్ఛేదం క్రింద ఒకే దరఖాస్తు పెట్టుకొనవచ్చును: అట్టి సందర్భంలో ఎవరి తరఫున ఆ దరఖాస్తు చేయబడినదో అట్టి ప్రతి వ్యక్తికి, 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (3)లో నిర్దిష్టపరచిన మేరకు గరిష్ఠ నష్టపరిహారమును అధినిర్ణయించవచ్చును.

(3) చెల్లింపు పొందని ఒకే బృందానికి చెందిన వ్యక్తుల విషయంలో 15వ పరిచ్ఛేదం క్రింద దరఖాస్తులు వేరువేరుగా పెట్టుకొనబడి నిర్ణయం కాకుండ ఉన్న ఎన్ని దరఖాస్తులను గురించియైనను ఆ ప్రాధికారి, ఈ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదం (2) క్రింద పెట్టుకొనబడిన ఒకే దరఖాస్తుగా చర్య తీసికొనవచ్చును. ఆ ఉపపరిచ్ఛేదపు నిబంధనలు తదనుసారంగా వర్తించును.

17. (1) 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) క్రింద చేసిన దరఖాస్తును పూర్తిగాగాని కొంత గాని కొట్టివేయుచు చేసిన ఉత్తరువుపై గాని ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (3) లేక ఉపపరిచ్ఛేదం (4) క్రింద చేసిన ఆదేశంపైగాని ఆ ఉత్తరువు లేక ఆదేశం చేయబడిన తేదీనుండి ముప్పది దినముల లోపల ప్రెసిడెన్సీ పట్టణంలో లఘు వ్యాజ్య న్యాయస్థానం సమక్షంలో, ఇతరచోట్ల జిల్లా న్యాయస్థానం సమక్షంలో ఈ క్రింది వారు అపీలు చేసుకొనవచ్చును:- అపీలు.

(ఎ) వేతన రూపంలోను నష్టపరిహారం రూపంలోను చెల్లించవలెనని ఆదేశింపబడిన మొత్తం డబ్బు మూడువందల రూపాయలకు మించినచో లేక అట్టి

ఆదేశం నియామకునిపై గాని 3వ పరిచ్ఛేదం క్రింద వేతనాలు చెల్లించుటకు బాధ్యుడైన ఇతర వ్యక్తిపై గాని వేయి రూపాయలకు మించు ఆర్థిక దాయిత్వమును విధించు ప్రభావం కలిగియున్నచో, ఆ నియామకుడు లేక ఆ ఇతర వ్యక్తి, లేక

(బి) నియుక్త వ్యక్తికి చెల్లించకుండ ఆపివుంచబడినదిగా క్లెయిము చేసిన వేతనాల మొత్తం డబ్బు ఇరవై రూపాయలకు మించనిచో లేక నియుక్త వ్యక్తి చెందియున్న లేక చెందియుండిన చెల్లింపు పొందని బృందానికి చెల్లించకుండ ఆపి వుంచబడినదిగా క్లెయిము చేసిన వేతనాల మొత్తం ఏబది రూపాయలకు మించినచో, నియుక్త వ్యక్తి లేక అతని తరఫున వ్యవహరించుటకు వ్రాతమూలకంగా ప్రాధికారం పొందిన ఎవరేని న్యాయవాది లేక రిజిస్టర్డైన కార్మిక సంఘం యొక్క ఎవరేని అధికారి లేక ఈ చట్టము క్రింది ఎవరేని ఇన్‌స్పెక్టరు, లేక 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) క్రింద దరఖాస్తు చేయుటకు ప్రాధికారిచే అనుమతించబడిన ఎవరేని ఇతర వ్యక్తి, లేక

(సి) 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (4) క్రింద శాస్తి చెల్లించ వలెనని ఆదేశింపబడిన ఎవరేని వ్యక్తి.

(1-ఎ) ఏ ఆదేశంపై అపీలు చేయబడినదో ఆ ఆదేశం క్రింద చెల్లించ వలసిన మొత్తమును అపీలుదారు డిపాజిటు చేసినాడను మేరకు ప్రాధికారి ఇచ్చిన ధ్రువపత్రమును అపీలు జ్ఞాపన పత్రముతో జతపరచిననే తప్ప, ఉపపరిచ్ఛేదం (1) యొక్క ఖండం (ఎ) క్రింద అపీలు ఏదియు ఉండదు.

(2) ఉపపరిచ్ఛేదం (1)లో నిబంధించినట్లు తప్ప, 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) క్రింద చేసిన దరఖాస్తును పూర్తిగా గాని కొంత గాని కొట్టి వేయు ఏదేని ఉత్తరువు లేక ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (3) లేక ఉప పరిచ్ఛేదం (4) క్రింద చేసిన ఆదేశం అంతిమమైయుండును.

(3) ఎవరేని నియామకుడు ఈ పరిచ్ఛేదం క్రింద అపీలు చేయునెడల, ఎవరి నిర్ణయంపై అపీలు చేయబడినదో ఆ ప్రాధికారి, ఉపపరిచ్ఛేదం (1) క్రింద నిర్దేశించిన న్యాయస్థానం ఆదేశించినచో, అపీలులో నిర్ణయం జరుగులోగా తన వద్ద డిపాజిటులో ఉన్న ఏదైన మొత్తమును చెల్లించకుండ ఆపివుంచవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదం (1)లో నిర్దేశించిన న్యాయస్థానం, తాము సబబని తలచినచో, ఏదేని శాసన విషయక ప్రశ్నను ఉన్నత న్యాయస్థానపు నిర్ణయమునకై సమర్పించవచ్చును. మరియు అట్లు సమర్పించినచో, ఆ ప్రశ్నను అట్టి నిర్ణయమునకు అనుగుణంగా నిర్ణయించవలెను.

*నియామకుని యొక్క లేక వేతనాల చెల్లింపునకు బాధ్యుడైన ఇతర వ్యక్తి యొక్క ఆస్తిని షరతు పూర్వకముగ జప్తుచేయుట.*

17-ఎ. (1) 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) క్రింద దరఖాస్తు చేయ బడిన తరువాత ఎప్పుడైనను, ప్రాధికారి గాని, లేక నియుక్త వ్యక్తి లేక అతని తరఫున వ్యవహరించుటకై వ్రాతమూలకంగా ప్రాధికారం పొందిన ఎవరేని న్యాయవాది లేక రిజిస్టర్డైన కార్మిక సంఘం యొక్క ఎవరేని అధికారి, లేక ఈ చట్టము క్రింద ఎవరేని ఇన్‌స్పెక్టరు, లేక 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) క్రింద దరఖాస్తు చేయుటకు ప్రాధికారి అనుమతించిన ఎవరేని ఇతర వ్యక్తి 17వ పరిచ్ఛేదం క్రింద అపీలు ఫైలుచేసిన తరువాత ఎప్పుడైనను, ఆ పరిచ్ఛేదంలో నిర్దేశించిన న్యాయస్థానం గాని, 14వ పరిచ్ఛేదం క్రింద లేక 17వ పరిచ్ఛేదం క్రింద

చెల్లించవలెనని ఆదేశింపబడిన ఏదేని మొత్తం చెల్లింపును నియామకుడు గాని లేక 3వ పరిచ్ఛేదం క్రింద వేతనాల చెల్లింపుకు బాధ్యుడైన ఇతర వ్యక్తి గాని బహుశః ఎగవేయవచ్చునని అభిప్రాయపడినయెడల, సందర్భానుసారంగా, ప్రాధికారిగాని, న్యాయస్థానంగాని – జాప్యంవలన న్యాయోద్దేశం విఫలం కాగలదని ప్రాధికారిగాని, న్యాయస్థానం గాని అభిప్రాయపడిన సందర్భాలలో తప్ప,– ఆకర్ణింపబడుటకు నియామకునికి లేక ఇతర వ్యక్తికి అవకాశము నొసగిన పిమ్మట నియామకుని యొక్క లేక వేతనాల చెల్లింపునకు బాధ్యుడైన ఇతర వ్యక్తి యొక్క ఆస్తిలో, ఆదేశం క్రింద చెల్లించవలసిన మొత్తమును తీర్చుటకు చాలునని ప్రాధికారి లేక న్యాయస్థానం అభిప్రాయపడునంత ఆస్తిని జప్తుచేయుటకు ఆదేశించవచ్చును.

(2) సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద తీర్పుకు పూర్వం జప్తు చేయుటకు సంబంధించినట్టి ఆ స్మృతిలోని నిబంధనలు, వీలయినంతవరకు, ఉపపరిచ్ఛేదం (1) క్రింద జప్తు చేయుటకైన ఏ ఉత్తరువుకైనను వర్తించును. 1908 లోని 5.

15వ పరిచ్ఛేదం క్రింద నియమించబడిన ప్రాధికారుల అధికారములు.

18. 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) క్రింద నియమించబడిన ప్రతి ప్రాధికారి, సాక్ష్యం తీసుకొనుటకు సాక్షులు హాజరగునట్లు చేయుటకు, దస్తావేజులు తప్పనిసరిగా దాఖలు చేయునట్లు చేయుటకు, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిలు న్యాయస్థానానికి గల అన్ని అధికారాలను కలిగియుండును. మరియు అట్టి ప్రతి ప్రాధికారిని క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 లోని 195వ పరిచ్ఛేదం యొక్క మరియు అధ్యాయం 26 యొక్క సకల ప్రయోజనాల కొరకు ఒక సివిలు న్యాయస్థానంగా భావించవలెను. 1908 లోని 5. 1974 లోని 2.

కొన్ని సందర్భాలలో నియామకుని నుండి వసూలు చేయుటకు అధికారము.

19. వేతనాల చెల్లింపు (సవరణ) చట్టము, 1964 (1964లో 53) యొక్క 17వ పరిచ్ఛేదం ద్వారా (1965 ఫిబ్రవరి 1వ తేదీ లగాయతు) రద్దు చేయడమైనది.

చట్టం క్రింది అపరాధములకు శాస్తి.

20. (1) నియుక్త వ్యక్తికి వేతనం చెల్లించుటకు బాధ్యుడైయుండి, ఈ క్రింది పరిచ్ఛేదాలలో అనగా 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (4) తప్ప ఆ పరిచ్ఛేదం, 7వ పరిచ్ఛేదం, 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (8) తప్ప ఆ పరిచ్ఛేధం, 9వ పరిచ్ఛేదం, 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) తప్ప ఆ పరిచ్ఛేదం, 11 నుండి 13 వరకు (రెండింటిని కలుపుకుని) గల పరిచ్ఛేదాలు – వీటిలో ఏదేని పరిచ్ఛేదం యొక్క ఏ నిబంధననైనను ఉల్లంఘించు వారెవరైనను రెండు వందల రూపాయలకు తక్కువ కాకుండ ఒక వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగియుందురు.

(2) 4వ పరిచ్ఛేదం, 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (4), 6వ పరిచ్ఛేదం, 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (8), 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) లేక 25వ పరిచ్ఛేదం యొక్క నిబంధనలను ఉల్లంఘించు వారెవరైనను అయిదు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగియుందురు.

(3) ఏవేని రికార్డులను గాని రిజిస్టర్లను గాని నిర్వహించవలసినదిగా లేక ఏదేని సమాచారమును గాని వివరణినిగాని అందజేయవలసినదిగా ఈ చట్టము క్రింద కోరబడిన వారెవరైనను–

(ఎ) అట్టి రిజిస్టరును లేక రికార్డును నిర్వహించకుండిన యెడల; లేక

(బి) అట్టి సమాచారమును లేక వివరణిని అందజేయుటకు బుద్ధి పూర్వకంగా నిరాకరించునెడల లేక శాసనసమ్మతమైన కారణం లేకుండా నిర్లక్ష్యం చేయునెడల; లేక

(సి) తప్పుడుదని తనకు తెలిసిన ఏదేని సమాచారమును లేక వివరణిని బుద్ధిపూర్వకంగా అందజేయునెడల లేక అందజేయునట్లు చేయునెడల; లేక

(డి) ఈ చట్టము క్రింద అందజేయవలసిన ఏదేని సమాచారమును పొందుటకు ఆవశ్యకమైన ఏదేని ప్రశ్నకు జవాబు నిచ్చుటకు నిరాకరించునెడల లేక బుద్ధిపూర్వకంగా తప్పుడు సమాధానము నిచ్చునెడల అట్టి ప్రతి అపరాధమునకై రెండు వందల రూపాయలకు తక్కువ కాకుండ ఒక వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగియుందురు.

(4) ఎవరైనను--

(ఎ) ఈ చట్టము క్రింద ఒక ఇన్‌స్పెక్టరును అతని కర్తవ్యం నిర్వహించకుండ బుద్ధిపూర్వకంగా ఆటంకపరచునెడల; లేక

(బి) ఏదేని రైల్వే, ఫ్యాక్టరీ లేక పారిశ్రామిక లేక ఇతర స్థాపనకు సంబంధించి ఈ చట్టము ద్వారా లేక దాని క్రింద ప్రాధికారం పొందిన దేనిలో నైనను ప్రవేశించి, తనిఖీ, పరీక్ష, పర్యవేక్షణ లేక పరిశీలన చేయుటకై ఇన్‌స్పెక్టరుకు యుక్తమైన ఏదేని సౌకర్యమును కలుగజేయుటకు నిరాకరించు లేక బుద్ధిపూర్వకంగా నిర్లక్ష్యం చేయునెడల; లేక

(సి) ఈ చట్టము ననుసరించి నిర్వహించిన ఏదేని రిజిస్టరును గాని ఇతర దస్తావేజును గాని ఇన్‌స్పెక్టరు అడిగిన మీదట దాఖలు చేయుటకు బుద్ధి పూర్వకంగా నిరాకరించునెడల; లేక

(డి) ఈ చట్టము క్రింద ఇన్‌స్పెక్టరు తన కర్తవ్యమును నిర్వహించు చున్నప్పుడు అతని సమక్షంలో హాజరు కాకుండా లేక అతనిచే పరీక్షింపబడకుండ ఎవరేని వ్యక్తిని నివారించునెడల లేక నివారించుటకు ప్రయత్నించునెడల లేక అట్లు నివారించగలదని తాను విశ్వసించుటకు ఏదేని కారణం ఉన్నదేదైనను చేయునెడల,

రెండువందల రూపాయలకు తక్కువ కాకుండ, ఒక వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగియుందురు.

(5) ఈ చట్టము క్రింద శిక్షింపదగిన ఏదేని అపరాధమునకై దోష స్థాపితుడైన ఎవరేని వ్యక్తి, అదే నిబంధనను ఉల్లంఘించుటతో కూడిన ఏదేని అపరాధమును చేసినచో, అతడు తదుపరి దోషస్థాపనపై ఒక మాసానికి తక్కువ కాకుండ ఆరుమాసాల దాక ఉండగల కాలావధిపాటు కారావాసంతోనూ, అయిదు వందల రూపాయలకు తక్కువ కాకుండ మూడువేల రూపాయల దాక ఉండగల జుర్మానాతోనూ శిక్షింపదగియుండును:

అయితే, ఈ ఉపపరిచ్ఛేదం నిమిత్తం, ఏ అపరాధానికై శిక్ష విధింప బడుచున్నదో ఆ అపరాధం జరిగినట్లు ఏ తేదీన ఇన్‌స్పెక్టరుకు తెలిసినదో ఆ తేదీకి రెండు సంవత్సరాల కంటె పూర్వమే జరిగిన ఏదేని దోషస్థాపనను సంజ్ఞానం చేయరాదు.

(6) ఎవరేని వ్యక్తి, ఈ విషయంలో ప్రాధికారి నియతం చేసిన తేదీన ఎవరేని నియుక్త వ్యక్తికి వేతనం చెల్లించకుండినచో లేక చెల్లింపును బుద్ధి పూర్వకంగా నిర్లక్ష్యం చేయుచో అతనిపై తీసుకొనబడు ఏదేని ఇతర చర్యకు - భంగం కలుగకుండ, అతడు, అట్లు చెల్లింపకపోవుటగాని నిర్లక్ష్యం చేయుటగాని కొనసాగించునట్టి ప్రతి దినానికి వంద రూపాయల దాక ఉండగల అదనపు జుర్మానాతో శిక్షింపదగియుండును.

అపరాధ విచారణలో ప్రక్రియ.

21. (1) ఏ న్యాయస్థానంగాని, 20వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) క్రింది అపరాధమునకై ఎవరేని వ్యక్తిపై ఫిర్యాదును - అట్టి అపరాధమగు సంగతుల విషయంలో 15వ పరిచ్ఛేదం క్రింద దరఖాస్తు పెట్టుకొనబడి, అది పూర్తిగా గాని కొంత గాని మంజూరు చేయబడి, 15వ పరిచ్ఛేదం క్రింద అధికారంగల ప్రాధికారి గాని అట్టి దరఖాస్తును మంజూరుచేయు అపీలు న్యాయస్థానం గాని ఆ ఫిర్యాదు చేయుటకు మంజూరీ ఇచ్చిననే తప్ప సంజ్ఞానం చేయరాదు.

(2) 20వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) క్రింది అపరాధమునకై ఎవరేని వ్యక్తిపై ఫిర్యాదు చేయుటకు మంజూరీ ఇచ్చుటకు ముందు, సందర్భానుసారంగా, 15వ పరిచ్ఛేదం క్రింద అధికారంగల ప్రాధికారిగాని, అపీలు న్యాయస్థానం గాని అట్టి మంజూరీ ఎందుకు ఇవ్వరాదో సంజాయిషీ ఇచ్చుకొనుటకు ఆ వ్యక్తికి అవకాశము నొసగవలెను. మరియు అట్టి వ్యక్తి తనవల్ల ఆ వ్యతిక్రమం-

(ఎ) నియుక్త వ్యక్తికి చెల్లించవలసిన మొత్తమును గూర్చి సద్భావ పూర్వకమైన తప్పు జరిగినందున లేక సద్భావపూర్వకమైన వివాదం ఉన్నందున, లేక

(బి) వేతనాల చెల్లింపుకు బాధ్యుడైన వ్యక్తి, యుక్తమైన జాగరూకత వహించినప్పటికిని సత్వర చెల్లింపులు చేయుటకు వీలుకాని అత్యయిక పరిస్థితి ఏర్పడినందున లేక అసాధారణ పరిస్థితులు నెలకొని ఉన్నందున, లేక

(సి) నియుక్త వ్యక్తి చెల్లింపు కొరకు దరఖాస్తు పెట్టుకొననందున లేక చెల్లింపును స్వీకరించనందున-

జరిగినదని ఆ ప్రాధికారిని, లేక న్యాయస్థానమును తృప్తిపరచినచో అట్టి మంజూరీ చేయరాదు.

(3) ఈ చట్టము క్రింద ఇన్‌స్పెక్టరుచే చేయబడిన లేక అతని మంజూరీతో చేయబడిన ఫిర్యాదుపై తప్ప, ఏ న్యాయస్థానం గాని 4వ పరిచ్ఛేదం యొక్క లేక 6వ పరిచ్ఛేదం యొక్క ఉల్లంఘనను గాని 26వ పరిచ్ఛేదం క్రింద చేయబడిన ఏదేని నియమం యొక్క ఉల్లంఘనను గాని సంజ్ఞానం చేయరాదు.

(3-ఎ) ఈ చట్టము క్రింద ఇన్‌స్పెక్టరుచే చేయబడిన లేక అతని మంజూరీతో చేయబడిన ఫిర్యాదుపై తప్ప, ఏ న్యాయస్థానం గాని 20వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (3) లేక ఉపపరిచ్ఛేదం (4) క్రింద శిక్షింపదగిన ఏ అపరాధమును గాని సంజ్ఞానం చేయరాదు.

(4) 20వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) క్రింది అపరాధమునకై ఏదేని జుర్మానా విధించుటలో న్యాయస్థానం, 15వ పరిచ్ఛేదం క్రింద జరిపిన ఏదేని చర్యలలో నిందితునిపై ఇదివరకే అధినిర్ణయించిన ఏదేని నష్టపరిహారపు మొత్తమును పరిగణనలోకి తీసుకోవలెను.

దావాలకు అడ్డంకి.

22. వేతనాలను లేక వేతనాల నుండి పట్టుకొనిన దానిని వసూలు చేయుటకు క్లెయిము చేసిన మొత్తం—

(ఎ) 15వ పరిచ్ఛేదం క్రింద వాదిచే సమర్పించబడి మరియు ఆ పరిచ్ఛేదం క్రింద నియమించబడిన ప్రాధికారి సమక్షంలో నిర్ణయం కాకుండ ఉన్న దరఖాస్తులోని లేక 17వ పరిచ్ఛేదం క్రింది అపీలులోని విషయ వస్తువుగా ఉన్నంతమేరకు; లేక

(బి) 15వ పరిచ్ఛేదం క్రింద వాదికి అనుకూలంగా ఇచ్చిన ఆదేశంలో విషయ వస్తువుగా ఉన్నంతమేరకు; లేక

(సి) 15వ పరిచ్ఛేదం క్రింద ఏదేని చర్యలో వాదికి బాకీ లేనిదిగా న్యాయ నిర్ణయం చేయబడినంత మేరకు; లేక

(డి) 15వ పరిచ్ఛేదం క్రింద దరఖాస్తు ద్వారా వసూలు చేయదగి యుండినంత మేరకు—

అందుకొరకైన ఏ దావాను గాని ఏ న్యాయస్థానం గ్రహించరాదు.

సద్భావంతో తీసికొన్న చర్యకు రక్షణ.

22-ఎ. ఈ చట్టము క్రింద సద్భావంతో చేసిన లేక చేయుటకుద్దేశించిన దేని కొరకైనను ప్రభుత్వంపై గాని ఎవరేని ప్రభుత్వ అధికారిపై గాని ఎట్టి దావా, అభియోగం లేక ఇతర శాసనబద్ధ చర్య ఉండదు.

కాంట్రాక్టు ద్వారా వదులు కొనుట.

23. ఎవరేని నియుక్త వ్యక్తి, ఈ చట్టము ద్వారా ఒసగబడిన ఏదేని హక్కును వదలుకొనుచు చేసికొనిన ఏదేని కాంట్రాక్టు గాని కరారు గాని; అది ఈ చట్ట ప్రారంభమునకు పూర్వం చేసుకొనినదైనను, తరువాత చేసుకొనినదైనను, అతనికి అట్టి హక్కు లేకుండా చేయునట్లు తాత్పర్యమగునంతమేరకు ప్రభావశూన్య మైనదగును.

రైల్వేలు, విమాన రవాణా సర్వీసులు, గనులు, నూనెగనులకు చట్టము యొక్క వర్తింపు.

24. ఈ చట్టము ద్వారా రాజ్య ప్రభుత్వమునకు ఒసగిన అధికారాలు, రైల్వేలకు, విమాన రవాణా సర్వీసులకు, గనులకు మరియు నూనెగనులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం యొక్క అధికారాలగును.

చట్టపు సంగ్రహాలను నోటీసు ద్వారా ప్రదర్శించుట.

25. ఫ్యాక్టరీలోగాని పారిశ్రామిక లేక ఇతర వ్యవస్థలోగాని నియుక్తులైన వ్యక్తులకు వేతనాల చెల్లింపుకు బాధ్యుడైన వ్యక్తి, ఈ చట్టము యొక్క మరియు దాని క్రింద చేసిన నియమాల యొక్క విహితపరచినట్టి సంగ్రహాలను ఆంగ్ల భాషలోను, ఆ ఫ్యాక్టరీలో గాని పారిశ్రామిక లేక ఇతర స్థాపనలోగాని నియుక్తులైన వ్యక్తులలో అధిక సంఖ్యాకుల భాషలోను అట్టి ఫ్యాక్టరీలోగాని పారిశ్రామిక లేక ఇతర స్థాపనలోగాని ప్రదర్శించునట్లు చేయవలెను.

*(25ఎ. అనుబంధమును చూడుడు).

*వేతనాల చెల్లింపు (సవరణ) చట్టము, 1982 (1982లో 38) లోని 13వ పరిచ్ఛేదం అమలులోనికి తేబడినపుడు, 25ఎ పరిచ్ఛేదమును చొప్పించవలెను.

26. (1) రాజ్య ప్రభుత్వము, 15వ మరియు 17వ పరిచ్ఛేదాలలో నిర్దేశించిన ప్రాధికారులు మరియు న్యాయస్థానాలు అనుసరించవలసిన ప్రక్రియను క్రమబద్ధం చేయుటకై నియమాలు చేయవచ్చును. నియమాలుచేయు అధికారము.

(2) రాజ్య ప్రభుత్వం, ఈ చట్టపు నిబంధనలను అమలుపరచు నిమిత్తం రాజపత్రంలో అధిసూచన ద్వారా నియమాలు చేయవచ్చును.

(3) ప్రత్యేకించి మరియు పైన తెల్పిన అధికారం యొక్క వ్యాపకతకు భంగం వాటిల్లకుండ; ఉపపరిచ్ఛేదం (2) క్రింద చేసిన నియమాలలో-

(ఎ) ఈ చట్టము అమలుకు అవశ్యకమైనట్టి రికార్డులను, రిజిస్టర్లను, వివరణులను మరియు నోటీసులను నిర్వహించవలెనని కోరవచ్చును; వాటి ప్రరూపాలను మరియు అట్టి రిజిస్టర్లలో లేక రికార్డులలో నమోదు చేయవలసిన వివరాలను విహితపరచవచ్చును;

(బి) ఉద్యోగం సాగింపబడునట్టి స్థలంలో లేక ఆవరణలలో, స్పష్టంగా కాన్పించుచోట, అట్టి ఆవరణలందు నియుక్తులైన వ్యక్తులకు చెల్లించవలసిన వేతనాల రేట్లను నిర్దిష్టపరచు నోటీసులను ప్రదర్శించవలెనని కోరవచ్చును;

(సి) నియామకులచే నియుక్తులైన వ్యక్తుల వేతనాలను చెక్ చేయుటలో (పరిశీలించుటలో) లేక తెలిసికొనుటలో నియామకులు ఉపయోగించెడి తూనికలు, కొలతలు మరియు తూకపు యంత్రాలను క్రమబద్ధంగా తనిఖీ చేయుటకై నిబంధన చేయవచ్చును;

(డి) వేతనాలు చెల్లింపబడెడి దినములను గురించి నోటీసు ఇచ్చు రీతిని విహితపరచవచ్చును;

(ఇ) వేటి విషయంలో జుర్మానాలు విధించవచ్చునో అట్టి కార్యములను మరియు కార్యలోపములను 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) క్రింద ఆమోదించుటకు సమర్థ ప్రాధికారిని విహితపరచవచ్చును;

(ఎఫ్) 8వ పరిచ్ఛేదం క్రింద జుర్మానాలు విధించుటకు, 10వ పరిచ్ఛేదంలో నిర్దేశించిన వాటిని పట్టుకొనుటకు ప్రక్రియను విహితపరచవచ్చును;

(జి) 9వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2)కు గల వినాయింపు క్రింద పట్టుకొనువాటిని ఏ షరతులకు లోబడి పట్టుకొనవచ్చునో విహితపరచవచ్చును;

(హెచ్) జుర్మానా రాబడులను, వ్యయము చేయవలసిన ప్రయోజనాలను ఆమోదించుటకు సమర్థ ప్రాధికారిని విహితపరచవచ్చును;

(ఐ) 12వ పరిచ్ఛేదం యొక్క ఖండం (బి)ని పురస్కరించుకుని అడ్వాన్సులు ఎంతమేరకు ఈయవచ్చునో, వాటిని ఎన్ని కిస్తులలో వసూలు చేయవచ్చునో విహితపరచవచ్చును;

(ఐ-ఎ) 12-ఎ పరిచ్ఛేదాన్ని పురస్కరించుకుని ఎంతమేరకు అప్పులు మంజూరు చేయవచ్చునో మరియు వాటిపై చెల్లించదగిన వడ్డీరేటును విహితపరచవచ్చును;

(ఐ–బి) ఈ చట్టము నిమిత్తం ఇన్‌స్పెక్టర్ల అధికారాలను విహితపరచవచ్చును;

(జె) ఈ చట్టము క్రింది చర్యలలో అనుమతించదగు ఖర్చుల పట్టికను (స్కేళ్లను) క్రమబద్ధము చేయవచ్చును;

(కె) ఈ చట్టము క్రింది ఏవేని చర్యల విషయంలో చెల్లించవలసిన న్యాయస్థాన ఫీజు మొత్తమును విహితపరచవచ్చును;

(యల్) 25వ పరిచ్ఛేదం క్రింద ప్రదర్శించవలసిన నోటీసులలో పొందుపరచు సంగ్రహాలను విహితపరచవచ్చును;

(యల్–ఎ) 25–ఎ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) నిమిత్తం నామనిర్దేశంచేయు ప్రరూపమును, అట్టి నామనిర్దేశం చేయదగు రీతిని, అట్టి ఏదేని నామనిర్దేశమును రద్దు చేయుటను లేక మార్పు చేయుటను లేక నామనిర్దేశితుడు నామనిర్దేశం చేసిన వ్యక్తికంటె ముందే మరణించినయెడల ఏదేని క్రొత్త నామనిర్దేశం చేయుటను, మరియు అట్టి నామనిర్దేశములకు సంబంధించిన ఇతర విషయాలను విహితపరచవచ్చును;

(యల్–బి) 25ఎ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) లోని ఖండం (బి) క్రింద డిపాజిటు చేయవలసిన మొత్తములను ఏ ప్రాధికారి వద్ద డిపాజిటు చేయవలెనో, అట్టి ప్రాధికారి మరియు ఆ ఖండం క్రింద తన వద్ద డిపాజిటు చేయబడిన మొత్తాలను గురించి ఏ రీతిగా చర్యతీసికొనవలెనో నిర్దిష్టపరచవచ్చును;

(యమ్) విహితపరచవలసిన లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయం కొరకు నిబంధన చేయవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదం క్రింద ఏదేని నియమం చేయుటలో రాజ్య ప్రభుత్వం, ఆ నియమం యొక్క ఉల్లంఘన రెండు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగియుండునని నిబంధన చేయవచ్చును.

(5) ఈ పరిచ్ఛేదం క్రింద చేసిన నియమాలన్నియు ముందుగా ప్రచురించబడవలెనను షరతుకు లోబడి ఉండును; మరియు సాధారణ ఖండముల చట్టము,
1897 లోని 10. 1897 యొక్క 23వ పరిచ్ఛేదపు ఖండం (3) క్రింద నిర్దిష్టపరచవలసిన తేదీ, ప్రతిపాదిత నియమాల ముసాయిదా ప్రచురింపబడిన తేదీనుండి మూడు మాసాలకు తక్కువ కాకుండా ఉండవలెను.

(6) కేంద్ర ప్రభుత్వం, ఈ పరిచ్ఛేదం క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రంగ, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తం ముప్పది దినాల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినముల కాలావధి ఒకే అధివేశనంలో గాని వరుసగావచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలో గాని చేరియుండవచ్చును; పైన చెప్పబడిన అధివేశనమునకు లేక వరుసగావచ్చు

అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే, ఆ నియమంలో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమం చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమం అట్లు మార్పుచేసిన రూపంలో మాత్రమే ప్రభావం కలిగియుండును లేక సందర్భానుసారంగా ప్రభావరహితమైనదగును. అయినప్పటికినీ, అట్టి ఏదేని మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వం ఆ నియమం క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగం కలిగించదు.

24/G84

# అనుబంధం

## వేతనాల చెల్లింపు (సవరణ) చట్టము, 1982

## (1982 లోని 38వ చట్టము)

(18 ఆగస్టు, 1982)

**సంగ్రహనామము, ప్రారంభము.**

1. (1) ఈ చట్టాన్ని వేతనాల చెల్లింపు (సవరణ) చట్టము, 1982 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, కేంద్ర ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా నియతం చేయు తేదీన అమలులోనికి వచ్చును.

x x x x x x x x x

**కొత్తగా 25ఎ పరిచ్ఛేదమును చొప్పించుట.**

13. ప్రధాన చట్టము యొక్క 25వ పరిచ్ఛేదం తరువాత, ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను. అదేదనగా:-

**"నియుక్త వ్యక్తి మరణించిన సందర్భాలలో పంపిణీకాని వేతనాల చెల్లింపు.**

25-ఎ. (1) చట్టపు ఇతర నిబంధనలకు లోబడి, నియుక్త వ్యక్తికి వేతన రూపంలో చెల్లించవలసిన మొత్తాలు చెల్లించుటకు పూర్వమే అతడు మరణించిన కారణంగా గాని లేక అతని జాడ తెలియనందునగాని వాటిని చెల్లించలేక పోయినచో, లేక చెల్లించుటకు వీలుకానిచో అట్టి మొత్తాలన్నిటిని,-

(ఎ) ఈ చట్టము క్రింద చేసిన నియమాల ననుసరించి అతడు ఈ విషయంలో నామనిర్దేశం చేసిన వ్యక్తికి చెల్లించవలెను; లేక

(బి) అట్టి నామనిర్దేశమేదియు చేయబడనియెడల లేక ఏ కారణం వల్లనైనను అట్టి మొత్తాలను అట్లు నామనిర్దేశితుడైన వ్యక్తికి చెల్లించుటకు వీలుకానియెడల, విహిత ప్రాధికారి వద్ద డిపాజిటు చేయవలెను; ఆ విహిత ప్రాధికారి అట్లు డిపాజిటు చేయబడిన మొత్తమును గురించి విహిత రీతిగా చర్యతీసుకొనవలెను.

(2) నియుక్త వ్యక్తికి వేతన రూపంలో చెల్లించవలసిన మొత్తాలన్నింటిని ఉపపరిచ్ఛేదం (1) యొక్క నిబంధనల ననుసరించి-

(ఎ) నియామకుడు, నియుక్త వ్యక్తిచే నామనిర్దేశితుడైన వ్యక్తికి చెల్లించినయెడల; లేక

(బి) నియామకుడు, విహిత ప్రాధికారి వద్ద డిపాజిటు చేసినయెడల,

నియామకుడు ఆ వేతనాలు చెల్లించు దాయిత్వం నుండి ఉన్మోచితుడగును.

x x x x x x x x